క్లుప్తంగా

ఎస్ఐ శ్రీనివాస్‌కు సత్కారం

ఇబ్రహీంపట్నం: స్థానిక పోలీస్ స్టేషన్‌లో నాలుగేళ్లు సమర్థవంతంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం సత్కరించారు. సచివాలయాల కో–ఆర్డినేటర్ల కన్వీనర్ లంకె అంకమోహనరావు ఆధ్వర్యంలో నల్లమోతు చిన్నయ్య, ప్రసన్నబోస్, దయాకర్ తదితరులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వీడ్కో లు పలికారు. రెడ్డిగూడెం స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ కావడంపై అభినందించారు. ప్రకాష్, పండు, రాధ, వెంకటరత్నం పాల్గొన్నారు.

యోగాతో వ్యాధులు దూరం

ఇబ్రహీంపట్నం: రోజు యోగా సాధనతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం అవుతాయని యోగా గురువు లంకే జనార్దన్ అన్నారు. ఎన్టీటీపీఎస్ సీకాలనీ ఆడిటోరియంలో 18 రోజులుగా జరిగిన ఉచిత యోగా శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. జీవనశైలిలో యోగా భాగమైనప్పుడు మానసిక శారీరక ప్రశాంతం ఏర్పడుతుందన్నారు. 12 ఆసనాలతో కూడిన సూర్యనమస్కారాలు చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. అనంతరం జనార్దన్ దంపతులను సత్కరించారు. ఎన్టీటీపీఎస్ ఎస్ఈలు సురేష్ బాబు, మోహన వాసుదేవరావు పాల్గొన్నారు.

రక్త దాతలే నిజమైన ప్రాణ దాతలు

ముసునూరు: రక్తదాతలే నిజమైన ప్రాణదాతలని, వారు సదా అభినందనీయులని ఎస్సై ఎం.కుటుంబరావు అన్నారు. స్థానిక ఆర్‌సీఎం విచారణ ఏర్పాటై 40వ ఏట ప్రవేశించిన సందర్భంగా ఫాదర్ సాలమోను అధ్యక్షతన సెయింట్ జోసఫ్ యూత్ డైరెక్టర్ ఫా.వేలాంగిణి, అధ్యక్ష, కార్యదర్శులు చీలి తంబి, కాటూరి పృథ్వీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మంది యువకులు రక్తదానం చేశారు. ఏలూరుకు చెందిన గుడ్ సమరిటన్ క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు రాజేంద్ర, ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు 23 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు చీలి లక్ష్మీ అర్లప్ప, దాతలు దేవి నేని ప్రసాద్, రేగుల లోకేశ్వరరావు, యూత్ సభ్యులు రవికుమార్, వినోద్, జయంత్ పాల్గొన్నారు.

నేడు 'స్పందన'

గంపలగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మ ధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే కార్యక్రమల్లో మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రశాంతంగా ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్ష

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 తరగతుల ప్రవేశాలకు కొండపల్లి గిరిజన గురుకుల సంక్షేమ బాలికల పాఠశాలలో ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11 గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా 10 గంటలకే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పరీక్షకు మొత్తం 65మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 33 మంది మాత్రమే హాజరైనట్లు ప్రవేశ పరీక్ష పరిశీలకురాలు వెంకటలక్ష్మి తెలిపారు. ప్రిన్సిపాల్ శైలజ పరీక్షకు ఏర్పాట్లు చేశారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేతనకొండ ఎంపీపీ పాఠశాల వార్శికోత్సవ వేడుకలు చివరిరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగుల సివిల్ డ్రెస్‌లో హాజరై ఆకట్టుకున్నారు. ఉర్దూ ఉపాధ్యాయుడు మహ్మద్ ఇర్ఫాన్ పాషా సొంతఖర్చుతో వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టు సాధించాలి

తిరువూరు: విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధిస్తేనే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ సూచించారు. స్థానిక సుందరయ్య భవనంలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ ఈ శిక్షణ పొందాలని, రోజూ ఉదయం 9 నుంచి 10.30 వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. 5 నుంచి 10 వ తరగతి వరకు విద్యార్థులు ఈ శిక్షణ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రాంప్రదీప్, తిరువూరు మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవల్లో అగ్రగామి కేడీసీసీ బ్యాంక్

- రూ.333 కోట్ల టర్నోవర్‌లో గంపలగూడెం బ్యాంక్
- రుణాల మంజూరు, డిపాజిట్ల సేకరణలో ముందంజ

గంపలగూడెం: గంపలగూడెం కేడీసీసీ బ్యాంక్ గంపలగూడెం శాఖ ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే రైతు సేవల్లో రూరల్ స్థాయిలో అగ్రగామిగా నిలిచింది. కృష్ణాజిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పరిధిలో బందరు హెడ్‌ఆఫీస్, విజయవాడ రీజినల్ శాఖల తర్వాత 59రూరల్ బ్రాంచిల్లో అత్యధికంగా బ్యాంక్ కార్యకలాపాలను, సేవలను నిర్వహిస్తున్న శాఖ గంపలగూడెం. రూ.333 కోట్ల టర్నోవర్ బ్యాంక్‌గా గంపలగూడెం కేడీసీసీ బ్యాంక్ నిలిచింది. లాభాల్లో కూడా ముందంజలో ఉంది. ఈ ఏడాది ఆడిట్ రిపోర్టు ప్రకారం 2022–23లో రూ.9.24 కోట్ల లాభం ఆర్జించింది. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు ఆధ్వర్యంలో గడచిన రెండు సంవత్సరాలుగా రైతాంగానికి గణనీయమైన సేవలు అందుతున్నాయని చెప్పక తప్పదు. సేవలతో పాటు ఆయా బ్యాంక్ పరిధిలోని సొసైటీలు, బ్యాంకుల్లో మెరుగైన వసతుల ఏర్పాటుకు కూడా చైర్మన్ తన్నీరు విశేషంగా కృషి చేస్తున్నారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఇచ్చే రుణాల పరిమితిని కూడా గతం కంటే గణనీయంగా పెంచడంతో అవసరసమయాల్లో ఎక్కువగా వినియోగించుకునే అవకాశం లభించింది. ఏడు ఎకరాల భూమి కల్గిన రైతులకు ప్రసుత్తం రూ.40 లక్షల వరకు రుణసౌకర్యం కల్పిస్తున్నారు. రైతునేస్తం, కర్షకమిత్ర, క్రాప్‌లోన్, దీర్ఘకాలిక రుణాలుగా ఈమొత్తాన్ని రైతులకు అందజేస్తున్నారు.

రూ.333 కోట్ల టర్నోవర్

గంపలగూడెం కేడీసీసీ బ్యాంక్‌శాఖ గత ఏడాది రూ.300కోట్ల టర్నోవర్. ఈ సంవత్సరం రూ.333కోట్ల టర్నోవర్‌కు చేరింది. వీటిలో అన్ని రకాల రుణాలు కలిపి రూ.232.76కోట్ల ఉండగా, డిపాజిట్లు రూ.100.22 కోట్లుగా ఉంది. బ్యాంక్ పరిదిలోని 12 ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘాల ద్వారా రైతాంగం అవసరాలకు అనుగుణంగా రుణాలను ఆయా వ్యవసాయ సీజన్‌లలో రుణాలను అందజేస్తూ రైతుల అభిమానం చురగొంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలే కాక, ఈ ఏడాది వైఎస్సార్‌యంత్ర నేస్తం పథకంలో 14 యూనిట్లకు రూ.1.35 కోట్ల రుణం విడుదల చేశారు. 88 స్వయం సహాయక సంఘాలకు రూ.4.60కోట్లు, జగనన్నపాలవెల్లువ పథకంలో ఏడు సొసైటీల పరదిలో 150మంది పాడిరైతులకు రూ.30వేలు చొప్పున రూ.45లక్షలు మంజూరు చేశారు. విదేశీవిద్యకోసం ఇరువురికి రూ.35.47లక్షలు, జగనన్న తోడు పథకంలో 102మందికి రూ.10వేల చొప్పున రుణాలు పంపిణీ చేసినట్లు మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు తెలిపారు.



గంపలగూడెం కేడీసీసీ బ్యాంక్

ఖాతాదారుల శ్రేయస్సు కోసం కృషి

డిపాజిట్ల సేకరణ, రుణాల మంజూరీయే కాక ఖాతాదార్ల భద్రత కోసం ఇన్సూరెన్స్ పాలసీని కూడా బ్యాంక్‌లో అమలు చేస్తున్నారు. రూ.150తో నాలుగు వేల మంది బ్యాంక్ ఖాతాదారులకు రూ. లక్ష బీమా చేయించారు. మొబైల్ బ్యాంకింగ్ పట్ల ఖాతాదారులకు అవగాహన కలిస్తూ బ్యాంక్ సేవలను వినియోగించుకునే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టారు. గంపలగూడెంలో నూతనంగా నిర్మించే బ్యాంక్ సొంతభవనంలో ప్రస్తుతం ఉన్న లాకర్ సౌకర్యం నాలుగురెట్లు పెరుగుతుంది.

రికవరీలోనూ ముందంజ

ఈ ప్రాంతం రైతాంగం తోడ్పాటుతో బ్యాంక్ రుణాల మంజూరు చేయడమే కాక రికవరీలో కూడా ముందంజలోనే ఉంది. బ్యాంక్ పరిధిలోని 12 సొసైటీలు ఉండగా గత ఏడాది ఎనిమిది సొసైటీల్లో నూరుశాతం మెంబర్‌లెవల్ రుణాల వసూలయ్యాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు సొసైటీలు నూరుశాతం వసూలు కాగా మరో రెండు సొసైటీలు చేరువలో ఉన్నాయి.

జాప్యం లేకుండా రుణాలు



కేడీసీసీ బ్యాంక్‌ద్వారా రైతులకు మెరుగైన సేవలను అందజేస్తున్నాం. రైతుల అవసరాలకు అనుగుణంగా ఆలస్యం లేకుండా 10 నుంచి 15 రోజుల వ్యవధిలోనే రుణాలు మంజూరు చేస్తున్నాం. గంపలగూడెం బ్రాంచి ఉమ్మడి జిల్లాలోనే తగిన లాభాల్ని ఆర్జిస్తూ సేవల్లో ప్రథమస్థానంలో ఉంది.

– తన్నీరు నాగేశ్వరరావు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్

రైతుల సహకారంతో సేవలు



ఈ ప్రాంత రైతుల సహకారంతో బ్యాంక్ ద్వారా ఉత్తమ సేవలు అందజేస్తున్నాం. రైతులు మొబైల్ బ్యాంక్‌సేవలను వినియోగించుకోవాల్సి ఉంది. వ్యవసాయ రుణాలే కాక వ్యవసాయేతర రుణాలను అందజేస్తున్నాం. బ్యాంక్, సొసైటీల సిబ్బంది పాలకవర్గాల తోడ్పాటుతో తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు.

– తెనాలి శ్రీనివాసరావు, మేనేజర్, కేడీసీసీ బ్యాంక్, గంపలగూడెం

కొండపల్లి నుంచి తిరుపతికి బస్ సర్వీస్

ఇబ్రహీంపట్నం: కొండపల్లి నుంచి పవిత్ర పుణ్య క్షేత్రం తిరుపతికి ఆర్టీసీ బస్ సర్వీస్ ఆదివారం నుంచి నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఏ.సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులు ప్రారంభం అయినందును ఈసర్వీస్ ప్రారంభించామని పేర్కొన్నారు. కొండపల్లి రైల్వే స్టేషన్ వద్ద రోజూ సాయంత్రం 6.30 గంటలకు బస్ బయలుదేరి మరుసటి రోజు తెల్లవారు జాము 5.30 గంటలకు తిరుపతి చేరుతుందని తెలిపారు. స్థానికులు ఈబస్ సర్వీస్ సద్వినియోగం చేసుకోవాలని డిపోమేనేజర్ కోరారు.

వైభవంగా శేషాచల శ్రీనివాసుని కల్యాణం



మెట్టగుట్ట(గంపలగూడెం): పెనుగొలను శివారు మెట్టగుట్టపై నెలకొని ఉన్న శేషాచల శ్రీనివాస స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తూమాటి శ్యామసుందర శ్రీనివాసాచార్యులు, విజయ్‌కుమారాచార్యుల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శేషాచల శ్రీనివాసుని కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. 50మంది దంపతులు పీఠలపై కూర్చొని కన్యాదానం చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ జొన్నల ప్రతాపరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

పేదలకు ఓటీఎస్ ఒక బంపరాఫర్

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: పేదలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వన్‌టైం సెటిల్‌మెంట్ పథకం (ఓటీఎస్) బంపరాఫర్ వంటిదని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని బోర్వంచలో 55 మంది పేదలకు వన్‌టైం సెటిల్‌మెంట్ పథకం కింద గృహాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1983 నుంచి 2011 ఆగస్టు 15 వరకు గృహ నిర్మాణసంస్థ ద్వారా పక్కా గృహాలు నిర్మించుకున్న పేదలు చెల్లించాల్సిన మొత్తం వేలల్లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం రాయితీని ప్రకటించి ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా లబ్ధిదారుల బాకీ ఎంత ఉన్నా గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు చెల్లించినట్లయితే మిగిలిన మొత్తాన్ని మాఫీ చేసి వారి ఇంటి తాలూకా పత్రాలను ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. దీంతో బ్యాంకుల్లో రుణాలు తీసుకోవచ్చని, అమ్ముకోవచ్చని, పిల్లలకు ఇవ్వొచ్చని అన్నారు. పేదల కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని అన్నారు. ఇప్పటివరకు లబ్ధిదారులు గృహ నిర్మాణ సంస్థకు బాకీ చెల్లించకపోవడంతో ఇంటి పత్రాలు ఆ సంస్థ వద్దే ఉండిపోయాయన్నారు. దీంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓటీఎస్‌ను తీసుకొచ్చి పేదలకు బంపరాఫర్ ఇచ్చారన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంటం విజయరాజు, ఎంపీటీసీ సభ్యులు తాడేపల్లి సునీత, ఉప సర్పంచ్ కిదర్ పాషాఖాద్రీ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సలీంపాషా ఖాద్రీ పాల్గొన్నారు.



ఓటీఎస్ పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

గుర్తుండిపోయేలా గొల్లపూడి రుద్రభూమి

రూ.కోటితో ఆధునికీకరణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో కృష్ణానదీ తీరాన పుష్కరఘాట్ పక్కనేగల హిందూ శ్మశానవాటికను స్థానిక మాజీ సర్పంచ్ బొమ్మసాని కృష్ణమూర్తి, గ్రామ పెద్ద కంఠమనేని వెంకట సుబ్బారావులు ఆదివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో నిర్మాణ కమిటీ సభ్యులు తీర్చిదిద్దిన ఈ శ్మశానవాటిక తరతరాలు గుర్తుంచుకునేలా ఉందన్నారు. మృతదేహంతో పాటు ఇక్కడికి వచ్చే బంధువులు, స్నేహితులు దీనిని చూస్తే శ్మశాన వైరాగ్యం కలగదన్నారు. కృష్ణానది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో అధునాతన సౌకర్యాలతో శ్మశానవాటికను తీర్చిదిద్దిన నిర్మాణ కమిటీ సభ్యులను ప్రశంసించారు.

గ్రామ పెద్దల సాయంతోనే..

హిందూ శ్మశానవాటిక నిర్మాణ కమిటీ సభ్యులు ఏఎంసీ చైర్మన్ కారంపూడి సురేష్, గంగవరపు శివాజి మాట్లాడుతూ సుమారు 60 సెంట్లలో ఉన్న ఈ రుద్రభూమిని ఆధునికీకరించేందుకు గ్రామ పెద్దలు ఇచ్చిన భూరీ విరాళాలతోపాటు కొంత పంచాయితీ నిధులను జోడించామని తెలిపారు. మొత్తం మీద శ్మశానవాటిక అభివృద్ధికి సుమారు కోటి రూపాయల వరకు వెచ్చించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివనాగిరెడ్డి, వైస్ ఎంపీపీ సురేష్, సహకార బ్యాంక్ చైర్మన్ వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యుడు చౌదరి, నాయకులు జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.



హిందూ శ్మశానవాటికను ప్రారంభిస్తున్న కృష్ణమూర్తి, సుబ్బారావు

పీడిత జనుల ప్రభంజనం శ్రీశ్రీ

నూజివీడు: పీడిత జనుల ప్రభంజనంగా మహాకవి శ్రీశ్రీ తన కవిత్వంతో మరో ప్రపంచాన్ని సృష్టించాడని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరామారావు అన్నారు. శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని అమర్‌భవన్‌లో అరసం ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సభలో ఆయన పాల్గొన్నారు. శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అరసం జిల్లా కార్యదర్శి శిఖా ఆకాష్, ప్రముఖ కవి సూరి, శేషయ్య మాస్టర్, మోహన్ మాస్టర్, రిటైర్డ్ ప్రొఫెసర్ వీరభద్రరావు, ముఖర్జీ, లక్ష్మణ, ఏఐటీయూసీ నాయకులు పుల్లారావు పాల్గొన్నారు.

తెలుగుసాహిత్యానికి వన్నెతెచ్చిన శ్రీశ్రీ

తిరువూరు: ఎన్నో విప్లవాత్మక రచనలు చేసిన శ్రీశ్రీ ఇతర కవులకు ఆదర్శప్రాయంగా నిలిచారని అభ్యుదయ రచయితల సంఘ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ అన్నారు. ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో శ్రీశ్రీ జయంతిని సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సాహిత్యంలో శ్రీశ్రీని ధృవతారగా నిలిపాయని రఘునందన్ అన్నారు. సభ్యులు భరతకుమారి, జానీబాషా, ఇందిర, అనసూయ, రాంప్రదీప్, భాస్కర్ నివాళులర్పించారు.

విద్యార్థులకు బాలవికాస్ తరగతులు

తిరువూరు: వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఆటపాటల్లో శిక్షణ ఇచ్చేందుకు బాలవికాస్ తరగతులు ఆదివారం ప్రారంభించినట్లు తిరువూరు సత్యసాయిసేవా సమితి కన్వీనర్ దామెర ప్రభాకరరావు తెలిపారు. మే 6వ తేదీ వరకు రోజూ ఉదయం 8.30 నుంచి 12 గంటల వరకు తిరువూరు కోకిలంపాడు రోడ్డులోని సత్యసాయి భజన మందిరంలో ఈ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

తుమ్మగూడెం వాసికి ఇన్నోవేటివ్ అకాడిమేషన్ అవార్డు

చాట్రాయి: మండలంలోని తుమ్మగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ పానుగంటి శ్రీమన్నారాయణకు ఇన్నోవేషన్ అకాడిమేషన్ అవార్డు పొందారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విజయవాడ కెమిస్ట్రీ శాఖలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఉత్తమ బోధనలో భాగంగా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. శనివారం చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన గ్లోబల్ అవార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ బెగల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సీపెట్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శేఖర్ అభినందించారు.

ఆలయాల దర్శనలో జిల్లా జడ్జి శైలజ

మెట్టగుట్ట/నెమలి(గంపలగూడెం): నూజివీడు జిల్లా జడ్జి ఏ నాగశైలజ ఆదివారం మండలంలోని మెట్టగుట్ట శేషాచల శ్రీనివాసస్వామి, నెమలి శ్రీవేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు. ఆయా ఆలయాల్లో జడ్జి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు జడ్జిని ఆశీర్వదించారు. మెట్టగుట్ట ఆలయంలో అధ్యక్షులు జొన్నల ప్రతాపరెడ్డి జడ్జికి స్వామిశేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. నెమలిలో స్వామిచిత్రపటం ప్రసాదాన్ని ఆమెకు చైర్మన్ కావూరి శశిరేఖ, పాలకవర్గసభ్యులు నూకల నాగలక్ష్మణరావు అందజేశారు.

శ్రీనివాసుని దర్శించుకున్న ఏసీపీ రమేష్

మెట్టగుట్ట శేషాచల శ్రీనివాసస్వామిని మైలవరం ఏసీపీ ఎం రమేష్ దర్శించుకున్నారు. ఆయనకు ఆల య అధ్యక్షుడు జొన్నల ప్రతాపరెడ్డి శాలువా కప్పి ప్రసాదం అందజేశారు.

సామాజిక సేవకులకు సన్మానం

మైలవరం: లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాలలో మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో మైలవరం పట్టణానికి చెందిన పలువురు సామాజిక సేవకులను ఆదివారం సన్మానించారు. గణపవరం గ్రామానికి చెందిన సామాజికవేత్త జ్ఞానసుందరికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమెతో పాటు జనతా గ్యారేజ్ యజమాని ఉమామహేశ్వరరావు, మరికొంత మందికి అవార్డులు అందజేసి సత్కరించారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

నూజివీడు: జగనన్న నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరాయని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు మండలంలోని బోర్వంచలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ప్రతి కుటుంబానికి రూ.60 వేల నుంచి రూ.2 లక్షల వరకు లబ్ధి చేకూరిందని చెప్పారు. గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేకు మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ నాలుగేళ్లలో దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయడమే కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. జగన్ పాలన సుభిక్షంగా ఉందని, 30 ఏళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటే పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని ప్రతాప్ అన్నారు. సర్పంచ్ కుంటం ఉదయరాజు, ఉప సర్పంచ్ కిదర్‌పాషా ఖాద్రీ, ఎంపీటీసీ సభ్యులు తాడేపల్లి సునీత, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు సలీంపాషా ఖాద్రీ, నాయకులు, నాయకులు పొమర్తి రాజా, రమేష్, రాంబాబు, రాంబాబు, జమలయ్య పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

ముస్లిం మైనార్టీల హక్కుల సాధనకు కృషి

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం ఆజాద్ ముస్లిం కమిటీ నిరంతరం కృషి చేస్తోందని ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా అన్నారు. ఆజాద్ ముస్లిం కమిటీ ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా షేక్ ఆదం షరీఫ్, మైలవరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా సమీనా ఫాతిమా, మైలవరం నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడిగా షేక్ జాన్‌భాషాలను నియమిస్తూ ఆదివారం వారికి నియామకపత్రాలు, ఐడీ కార్డులను అందజేశారు. నాగుల్‌మీరా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. నిరుపేద ముస్లింలను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలను తమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఏఎంసీ నాయకులు షేక్ సాజిద్ అలీ, సయ్యద్ మౌలాలి, షేక్ హుస్సేన్, మస్తాన్, కలందర్, గౌస్‌బాషా పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న నాగుల్‌మీరా, కమిటీ సభ్యులు

ఘనంగా కన్యకాపరమేశ్వరి గ్రామోత్సవం

గంపలగూడెం: ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి పుట్టినరోజు సందర్భంగా ఆర్యవైశ్యసంఘం మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అమ్మవారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గోసవీడులో ప్రారంభమైన గ్రామోత్సవం అమ్మిరెడ్డిగూడెం, పెద్దకొమిర, తోటమూల, గంపలగూడెం గ్రామాల్లో ప్రధాన వీధుల వెంట సాగింది. ఆర్యవైశ్యసంఘం మండలశాఖ అధ్యక్షులు చిన్నసత్యంబాబు ఆధ్వర్యంలో మహిళలకు అమ్మవారి వెండి విగ్రహం, ప్రసాదం, గాజులు, పసుపుకుంకుమలను అందజేశారు. గంపలగూడెంకు చెందిన వాసవీ సాయి శ్రీనివాస కోలాటబృందం ప్రదర్శించిన కోలాటం అలరించింది. ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.రామచంద్రరావు పాల్గొన్నారు.

కనులవిందుగా అభిషేకం

వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా గంపలగూడెం భజనమందిరంలో వికాసతరంగిణీ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలు, నరఫలరసాలతో అభిషేకం కనులవిందుగా నిర్వహించారు.

ఘనంగా వాసవీమాత జయంతి

నూజివీడు: ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంత్యుత్సవాన్ని నూజివీడులో ఆదివారం కనులపండుగగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, శ్రీ వాసవి మాత దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రం నుంచి కలశాలతో భక్తులు ఊరేగింపుగా బయలుదేరి శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయానికి విచ్చేసి శ్రీ వాసవి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. మహిళలు, సుహాసినిలు పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, డీఎస్పీ ఈడే అశోక్ కుమార్‌గౌడ్ శ్రీవాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, డీఎస్పీ అశోక్ కుమార్‌గౌడ్‌లకు ఆలయ కమిటీ ప్రతినిధులు నారాయణ గోపీకృష్ణ, వనమా వెంకటేశ్వరరావు, కందుల సత్యనారాయణ స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించింది. వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ తులసి సుష్మన్, బాలాజీ టైల్స్ అధినేత ఆర్కే నారాయణ మూర్తి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

చదువుతో పాటు సేవాభావం కలిగి ఉండాలి

ఇబ్రహీంపట్నం: విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు సేవాభావం, మానవ సంబంధాలు కలిగి ఉండాలని మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ మామిడి సీతారామారావు అన్నారు. జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజులు జరిగిన ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఉన్నతి స్థితిలో ఉన్న యువతరం వృద్ధాప్యంలో తల్లిదండ్రులను విస్మరించడం బాధాకరమన్నారు. అలాంటి సంస్కృతి విడనాడాలన్నారు. ప్రిన్సిపాల్ మహాబాష మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు, పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉండాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. న్యాయవాది సుధీర్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనా మహోత్సవం

తిరువూరు: శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనా మహోత్సవాన్ని స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో ఆదివారం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామికి విశేషపూజలు జరిపారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని పట్టణంలో ఊరేగించారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, బ్రహ్మచారి, కార్యవర్గసభ్యులు రమేష్, సూరిబాబు, కుమారరాజా ఆర్‌ఆర్‌కే చారి పాల్గొన్నారు.

10వ తేదీలోగా పెన్షనర్లు ఈకేవైసీ చేయించుకోవాలి

విస్సన్నపేట: స్థానిక ఎస్టీఓ కార్యాలయం నందు పెన్షనర్లు ఈ నెల 10వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని ఎస్టీఓ ఎల్.రాజశేఖర్ ఆదివారం తెలిపారు. పెన్షనర్స్ తమ సీఎఫ్ఎంఎస్ ఐడీలను ఆధార్ కార్డులకు అనుసంధానించిన మొబైల్ నంబర్లతో లింక్ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఎస్టీఓ కార్యాలయంలో ఈకేవైసీ చేయనున్నట్లు తెలిపారు. పెన్షనర్స్ తమ మొబైల్ ఫోన్‌తో కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తిరువూరు డివిజన్
99510 20399 (తిరువూరు,
99122 20544 (నూజివీడు)
90102 23734 (మైలవరం)
Office mail : sakshiads@gmail.com

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు
డయాబెటిస్ ఇండియా వారు ప్రతి సం॥రం ఇచ్చే డయాబెటిస్ ఇండియా 2023 అవార్డును విజయవాడ శ్రీ బాలాజీ హాస్పిటల్ & డయాబెటిస్ సెంటర్
వైద్యులు "డా॥ R.L.V. ఫణికుమార్, MBBS" గారు "డయాబెటిస్ అవేర్నెస్ ఇనిషియేటెడ్" పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వ సహాయమంత్రివర్యులు డా॥ జితేంద్రసింగ్, మధ్యప్రదేశ్ మెడికల్ విద్యాశాఖమంత్రి, శ్రీ విశ్వాస్ సరాంగ్ గార్ల చేతులమీదుగా అందుకొన్న శుభసందర్భంగా వారికి మా శుభాకాంక్షలు...
శ్రీ బాలాజీ హాస్పిటల్ & డయాబెటిస్ సెంటర్
విజయవాడలో ❖ భవానీపురం ❖ ఇబ్రహీంపట్నం
మా హాస్పిటల్ నందు 24 గంటలు అత్యవసర సేవలు
❖ షుగర్ మరియు సంపూర్ణ వ్యాధుల నిర్ధారణ మరియు చికిత్సలు
❖ బి.పి ❖ థైరాయిడ్
❖ ఊపిరితిత్తుల సమస్యలు
❖ మల్టీ సిస్టమ్ డిజార్డర్స్
❖ అన్ని విషజ్వరములు
❖ అన్ని మెడికల్ కేసులు
ఇన్‌పేషెంట్ సౌకర్యం కలదు
డా॥ R.L.V. ఫణికుమార్
MBBS, M.D (Gen Medicine)
డా॥ D.అనూష
MBBS, M.D (Gen Medicine)
SBS DIAGNOSTICS
91540 64744
91540 64745
www.sreebalajihospitals.com